ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉట్నూర్ రూరల్, సెప్టెంబర్ 10 : మండలంలోని గిరిజన ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో 2024 సంవత్సరానికి గాను వాక్ ఇన్ అడ్మిషన్ కొరకు అర్హులైన విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో చేరేందుకు 8, 10వ తరగతి ఉత్తీర్ణులై, 1 ఆగస్టు 2024 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు https://iti.telangana.gov.in వెబ్సైట్ ద్వారా ఈ నెల 20వ తేదీలోపు ఒరిజిల్ సర్టిఫికెట్లు స్కాన్ చేసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 9491460060 నంబర్కు ఫోన్ చేయాలని సూచించారు.

ఎస్సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఎదులాపురం, సెప్టెంబర్ 10 : బట్టిసావర్గం శివారులో జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ భవన నిర్మాణానికి కేటాయించిన ప్రభుత్వ భూమిని మంగళవారం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి భగత్ సునీతా కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్సీడీవో భగత్ సునీతా కుమారి మాట్లాడుతూ స్టడీ సర్కిల్ మొదలై 8 సంవత్సరాలు పూర్తికావస్తున్న ఇప్పటి వరకు ప్రైవేట్ భవనంలోనే శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయని తెలిపారు. రెండు ఎకరాల భూమిని కేటాయించిన సందర్భంగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. త్వరలో బిల్డింగ్ కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామన్నారు. ఆమె వెంట ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ రమేశ్, సూపరింటెండెంట్ పూర్ణచందర్, ఏఎస్డబ్ల్యూవో నారాయణ రెడ్డి ఉన్నారు.

విక్రయానికి గురైన శిశువుకు మెరుగైన వైద్య చికిత్స అందించాలి

నిర్మల్ చైన్గేట్, సెప్టెంబర్10: విక్రయానికి గురైన శిశువుకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి స్థానిక ప్రభుత్వ దవాఖానను సందర్శించారు. శిశువు ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. శిశువు మరింత ఆరోగ్య వంతంగా అయ్యే వరకు నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలని తెలిపారు. శిశువుకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించాలన్నారు. శిశువును విక్రయించిన తల్లితో పాటు శిశువును కొన్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శిశువును కాపాడిన అధికారులను కలెక్టర్ అభినందించారు.

గౌతమ బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలి

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 10 : గౌతమ బుద్ధుడు చూపిన శాంతి మార్గంలోనే అందరూ నడవాలని బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ జీవక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మిలింద్ నగర్ త్రీరత్న బుద్ధ విహార్లో బౌద్ధ వర్షవాస్ దివస్లో భాగంగా బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ జీవక్ ప్రవచనాలను బోధించారు. సట్వాజీగూడ బుద్ధవిహార్లో బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ పూర్ణ, మండల కేంద్రంలోని బుద్ధనగర్లోని బుద్ధ విహార్లో బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ ప్రజ్ఞశీల్ ప్రవచనాలు బోధించారు. కార్యక్రమంలో బౌద్ధ భిక్షువు పూజ్యభంతేజీ ఉపాలి, ఉపాసకులు, ఉపాసికలు , మహిళలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

ముథోల్, సెప్టెంబర్ 10: మహిళలు కష్టపడి ఆర్థికాభివృద్ధి సాధించాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ముథోల్లో మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ ఎంటర్ప్రైజెస్ దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం సాయిప్రసాద్, ఏపీఎం గురుచరణ్, ఏపీవో శిరీష, సీసీ గోదావరి, వీవోఏలు. తదితరులు పాల్గొన్నారు.

పత్తి పంట క్షేత్రస్థాయి పరిశీలన

ఎదులాపురం, సెప్టెంబర్ 10 : గులాబీ రంగు పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ఎకరానికి 8 చొప్పున అమర్చుకోవాలని శాస్త్రవేత్తలు డాక్టర్లు కే రాజశేఖర్, జీ శివచరణ్ అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పత్తి, సోయా పంటలను మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

నిర్మల్ చైన్గేట్: చాకలి ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ జానకి షర్మిల



బోథ్: నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

బేలలో..

చాకలి ఐలమ్మకు నివాళి

భూమి కోసం, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరగని పాత్ర పోషించిన వీర వనిత చాకలి ఐలమ్మను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు, రజక సంఘం నాయకులు, అధికారులు ఆమె విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె పోరాటాలను స్మరించుకున్నారు.

- నమస్తే, నెట్వర్క్, సెప్టెంబర్ 10

దిలావర్పూర్లో..

నర్సాపూర్ (జి): నివాళులర్పిస్తున్న రజక సంఘం నాయకులు

ఎదులాపురం: నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ముథోల్లో..

పొన్నారి అంతరాష్ట్ర రహదారిపై తరలుతున్న అక్రమ కలప

కలప అక్రమ రవాణా ఆగేనా..!

తాంసి మండలంలో అక్రమ కలప రవాణా జోరుగా సాగుతోంది. కలపకు ఇటుక బట్టీలు, పరిశ్రమల్లో డిమాండ్ ఉండడంతో అక్రమార్కులు చెట్లను నరికి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవంలో ఒక వైపు మొక్కలు నాటుతుంటే కొంత మంది దళారులు జామిడి, కప్పర్ల రోడ్డుకు ఇరువైపులా పంట పొలాల్లో అనుమతులు లేకుండా చెట్లను నరికి రాత్రి పగలు తేడా లేకుండా ఆదిలాబాద్, బేల తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అక్రమ కలప రవాణా మండలాలు దాటుతున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

- తాంసి, సెప్టెంబర్ 10

చెరువులో పడి యువకుడి మృతి

సోన్, సెప్టెంబర్ 10: కమలం పువ్వులు కోయాలని చెరువులో దిగిన యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటన నిర్మల్ మండలంలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ ప్రవీణ్కుమార్ వివరాల ప్రకారం... మహాల క్ష్మివాడ డబుల్బెడ్రూం కాలనీకి చెందిన సాయిగజానంద్ మంగళవారం ఎల్లపెల్లి గ్రామ చెరువులో పువ్వులను తెంపేందుకు దిగాడు. అంతలోనే ఫిట్స్ రావడంతో అక్కడనే పడిపోయాడు. సమీప ప్రాంతంలో ఎవరూ గమనించకపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. అటువైపుగా వెళ్తున్న స్థానికులకు మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతునికి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ తెలిపారు

విద్యార్థులకు కుర్చీలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న ఉపాధ్యాయుడు శ్రీనివాస్

ఇచ్చోడ(సిరికొండ), సెప్టెంబర్ 10 : సిరికొండ మండలంలోని సోన్పల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన ఎ.శ్రీనివాస్ మంగళవారం పాఠశాల విద్యార్థులకు తన కూతురు ప్రణతి పుట్టిన రోజు సందర్భంగా రూ.10 వేలతో 1. 2 తరగతుల విద్యార్థులకు కుర్చీలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ప్రస్తుతం శ్రీనివాస్ జైనథ్ మండలంలోని పూసాయి ప్రాథమిక పాఠశాలకు బదిలీపై వెళ్లారు. తన పూర్వ విద్యార్థుల కోసం కుర్చీలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడంతో తొలి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సంజీవ్, గ్రామ పెద్దలు సూర్యకాంత్, కిషన్, ఏఏపీసీ చైర్మన్ జయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు

ఇచ్చోడ, సెప్టెంబర్ 10 : వాట్సాప్, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మొద్దని ఎస్పీ గౌష్ ఆలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన హాజరై మాట్లాడారు. కొంత మంది సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. జైనూర్లో అంతా ప్రశాంతంగా ఉందని తెలిపారు. గణేశ్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబీ పండుగలను ఒకరికొకరు సహకరిస్తూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. గంజాయికి దూరంగా ఉండాలని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్, సీఐ భీమేశ్, ఎస్ఐ నరేశ్, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

దిలావర్పూర్, సెప్టెంబర్ 10 :వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని దిలావర్పూర్ ఎస్ఐ రాజేశ్వర్గౌడ్ అన్నారు. మంగళవారం న్యూలోలం గ్రామంలో యువజన సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఆయన పరిశీలించారు. అక్కడి యువకులతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేశ్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు

ఆర్టీసీ పథకాలపై అవగాహన

సోన్, సెప్టెంబర్ 10 : సోన్ మండలం కడ్తాల్ గ్రామంలోని గణేశ్ మండపాల వద్ద మంగళవారం ఆర్టీసీ పథకాలపై గ్రామస్తులు, యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిస్టం ఇన్చార్జి టీవీ రమణ, సిర్గాపూర్ సాయారెడ్డి, విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణపై సెమినార్

కుంటాల, సెప్టెంబర్ 10 : కల్లూరులోని వాసవి డిగ్రీ కళాశాలలో ఆత్మహత్యల నివారణపై సెమినార్ నిర్వహించారు. విద్యార్థులతో ఆత్మహత్య నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సాయిలు, శ్రీనివాస్, కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

నష్టపరిహారం చెల్లించాకే పనులు ప్రారంభిస్తాం

నేరడిగొండ, సెప్టెంబర్ 10 : కుప్టి ప్రాజెక్టు నిర్మాణంతో నిర్వాసితుల భూములు, నివాసాలతో పాటు ఇతరత్రా అన్నింటికి ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించిన తర్వాతే ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని ఆర్డీవో వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం కుప్టి ప్రాజెక్టు నిర్మాణ విషయంలో నిర్వాసితులతో కలిసి కుమారి గ్రామపంచాయతీలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గ్రామంలో ఎవరెవరికి ఎంత భూమి ఉందో వాటి వివరాలను సర్వే చేసిన తర్వాత ప్రభుత్వానికి నివేదికలను పంపుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎకరాకు ఎంత డబ్బులు చెల్లించాలో నిర్ణయించిన తర్వాత తెలియజేస్తామని తెలిపారు. భూములు సర్వే చేసిన తర్వాత ఎలాంటి సమస్యలున్నా తెలియజేసేందుకు అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీవోకు గ్రామస్తులు అందజేశారు. సమావేశంలో తహసీల్దార్ ఎంఏ కలీం,ఆర్ఐ నాగోరావ్, ఇరిగేషన్ ఎస్ఈ విఠల్, డీఈ భీంరావ్, ఏఈ ప్రకాశ్, సర్వేయర్ శంకర్, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

మురుగు నీరు నిలువ ఉండకుండా చూడాలి

నేరడిగొండ, సెప్టెంబర్ 10 : ఇండ్ల పరిసరాల్లో మురుగునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అడిషనల్ డీఎండ్హెచ్వో నరేందర్ రాథోడ్ సూచించారు. మంగళవారం తర్నం కె గ్రామంలో పర్యటించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పారిశుధ్య పనులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నరెందర్, హెచ్ఏ నరేందర్, ఏఎన్ఎం గంగామణి, శ్యామల, ఆశ ఆనంద, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలి

తలమడుగు, సెప్టెంబర్ 10 : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గాన్ని అలవర్చుకోవాలని సామాజిక వేత్త మౌనిశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పల్లి(కే) గ్రామంలోని పలు వినాయక మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్ రెడ్డి,పాల్గొన్నారు.

ఆత్మహత్యలే సమస్యలకు పరిష్కారం మార్గం కాదు

ఇంద్రవెల్లి, సెప్టెంబర్ 10 : ఆత్మహత్యలు చేసుకోవడంతో సమస్యలకు పరిష్కార మార్గంకాదని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. మంగళవారం గౌరాపూర్ గ్రామంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఆత్మహత్యలు చేసుకున్న వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో యువతతో పాటు నిరుద్యోగులు, రైతులు, వ్యాపారస్తులు, విద్యార్థులు క్షణికావేశంలో ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదన్నారు. ఏ సమస్యలైన వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఆశోక్కుమార్, సుందర్, అంకుష్, సుమిత్, అర్జున్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ఎదులాపురం, సెప్టెంబర్ 10: ఆదిలాబాద్లోని కేఆర్కే కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సైబర్ క్రైమ్, మానవ అక్రమ రవాణా, టోల్ ఫ్రీ నంబర్లు, తదితర వాటిపై అవగాహన కల్పించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ టీం సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు

నార్నూర్, సెప్టెంబర్10 : సీజనల్ వ్యాధుల నివారణకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు హెచ్ఈవో తులసీదాస్ అన్నారు. గుంజాల గ్రామ పంచాయతీ పరిధిలోని సోంజిగూడలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. స్థానికులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది హిమబిందు, గోకుల్, మాన్కుబాయి, ఈశ్వరి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 10 : గణేశ్ మండపాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్ అధికారులు సూచించారు. నిర్మల్లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపం వద్ద అగ్నిమాపక సిబ్బంది ప్రయోగాత్మకంగా అన్ని ప్రమాదాల నివారణ విషయాలను వివరించారు.

ఆదివాసులపై దాడులను అరికట్టాలి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 10: ఆదివాసులపై దాడులను అరికట్టాలని ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శంకర్ అన్నారు. మంగళవారం నిర్మల్లోని ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కడెం మండలం ధర్మాజిపేట్ గ్రామంలోని ఆదివాసీ అమాయక మహిళపై లైంగికదాడికి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు భీముడు, నర్సయ్య, భోజన్న, సంతోష్, గంగన్న పాల్గొన్నారు.

వినాయక మండపంలో లడ్డూ చోరీ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 10: నిర్మల్లోని సోఫినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో చోరీ జరిగింది. వినాయకుడి చేతిలో ఉన్న ఐదు కిలోల లడ్డూ, బ్యాటరి దుండగులు చోరీ చేసినట్లు స్థానికులు తెలిపారు. వారి సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

జూదరుల అరెస్ట్

కుంటాల, సెప్టెంబర్ 10 : కుభీర్లో సోమవారం రాత్రి ఒక చోట పేకాటాడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా నలుగురు వ్యక్తులు ఆడుతూ పట్టుబడ్డారని ఎస్ఐ భాస్కరాచారి తెలిపారు. వారి నుంచి రూ.4100 నగదు సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ఐదేళ్ల చిన్నారి అదృశ్యం

రాథోడ్ వర్ష

కుభీర్, సెప్టెంబర్ 10: కుభీర్ మండలం అంతర్ని గ్రామానికి మహారాష్ట్ర దరిసర్సమ్, సొనకు చెందిన రాథోడ్ రమేశ్-అనిత వలస వచ్చి వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కూతురు రాథోడ్ వర్ష (5) సోమవారం గ్రామంలోని గణేశ్ మండపానికి వెళ్తానని చెప్పి సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. గ్రామస్తుల సహాయంతో చుట్టు పక్కల వెతికారు. ఆచూకీ లభించకపోవడంతో మంగళవారం కుభీర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

చిన్నారుల దాతృత్వం

భైంసా, సెప్టెంబర్ 10 : గణేశ్ ఉత్సవాలంటే భక్తి ప్రవత్తులతో వేడుకలు జరుపుకొని తమ తోటి వారికి తోచినంత సహాయం చేయాలని నిరూపించారు కామోల్ గ్రామానికి చెందిన చిన్నారులు. వివేకానంద గణేశ్ మండలి వారు తమకు తోచినంత బియ్యాన్ని, నగదు, పండ్లను భైంసాలోని వివేకానంద ఆవాసానికి మంగళవారం అందజేసి తమ తోటి బాలలకు మేమున్నామని భరోసా కల్పించారు.

మాల సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక

బోథ్, సెప్టెంబర్ 10 : మండలంలోని పొచ్చెర గ్రామంలో మంగళవారం మాల సంక్షేమ సంఘం నూతన కమిటీని మండలాధ్యక్షుడు ఎలక రాజు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బెంబరి రమణ, ఉపాధ్యక్షుడిగా కోల రమణ, ప్రధాన కార్యదర్శిగా కోల రమణ, ప్రధాన కార్యదర్శిగా కోలా ప్రశాంత్, కార్యదర్శిగా బుర్ల ప్రశాంత్, సంయుక్త కార్యదర్శులుగా కోలా గంగాధర్, ప్రచార కార్యదర్శులుగా బుర్లల ప్రకాశ్, సభ్యులుగా సురేశ్, స్వామి, సందీప్, రాజేందర్, రాము, నడిపన్న ఎన్నికయ్యారు. ఎన్నికైన అధ్యక్షుడికి శాలువాతో సన్మానించారు.

ఉరి శిక్ష పడేంత వరకు ఉద్యమిస్తాం

బోథ్, సెప్టెంబర్ 10 : జైనూర్లో ఆదివాసీ మహిళపై లైంగికదాడికి యత్నించిన ఆటోడ్రైవర్పై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి, ఉరి శిక్ష పడేంత వరకూ ఉద్యమిస్తామని ఆదివాసీ సమాజ్ పెద్దలు డిమాండ్ చేశారు. మంగళవారం సొనాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జైనూర్లో 1970లో వలస వచ్చిన వారిని భూ యజమాన్య హక్కు పత్రాలు, ఆధార్, రేషన్, కరెంట్ బిల్లులు, వాణిజ్య వర్తక, వ్యాపార అనుమతులను రద్దు చేసి ఏజెన్సీ నుంచి ప్రభుత్వం తరలించాలన్నారు.

గురుకులాల్లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

బోథ్, సెప్టెంబర్ 10 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో(మంచిర్యాల, కుమ్రం భీం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్) 5,6,7,8,9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్లకు గాను ఈనెల 12న స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ ఉంటుందని జోనల్ అధికారి హెచ్ అరుణకుమారి తెలిపారు. లక్షెట్టిపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో బాలుర, బాలికలకు స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. స్పాట్ కౌన్సెలింగ్కు హాజరయ్యే వారు వీటీజీ సెట్-2024, బీఎల్టీ-2024 సంబంధించిన హాల్ టికెట్, అడ్మిషన్ అలర్ట్మెంట్ రిజల్ట్ షీట్ను కౌన్సెలింగ్కు తీసుకురావాలని పేర్కొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

భీంపూర్, సెప్టెంబర్10: సర్కారు బడులు ప్రైవేట్కు దీటుగా ఉండాలని , ఉపాధ్యాయులు అన్ని తరగతుల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టాలని ఆదిలాబాద్ డీఈవో ప్రణీత సూచించారు. డీఈవో మంగళవారం భీంపూర్, అర్లి(టీ) పాఠశాలను సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నిర్వహించిన నేషనల్ అచివ్మెంట్ సర్వే - న్యాస్కు సంబంధించిన ప్రాక్టీస్ పరీక్షలను పరిశీలించారు. పదవతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు సూచించారు. డీఈవో వెంట ఎంఈవో శ్రీకాంత్, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, శ్రీకాంత్, రాజేశ్వర్, సీసీవో పార్థసారథి తదితరులున్నారు.

ప్రజా పద్దుల కమిటీ మెంబర్గా ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, సెప్టెంబర్ 10: తెలంగాణ శాసన సభాపతి పలు కీలక కమిటీలను నియమించగా ప్రజా పద్దుల కమిటీ మెంబర్గా ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ నియామకమయ్యారు. పైనాన్స్ కమిటీ చైర్మన్గా అరికె పూడి గాంధీని నియమించగా, ఆ కమిటీలో బీజేపీ నుంచి ఎమ్మెల్యే రామారావు పటేల్కు చోటు దక్కింది. ఈ కమిటీలో ప్రభుత్వ నిధులు, ఇతర అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకుంటుంది. ఈ కమిటీలో చోటు దక్కడం వల్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పచ్చదనం-పరిశుభ్రతపై నిరంతరం పర్యవేక్షణ

భీంపూర్, సెప్టెంబర్10: గ్రామాల్లో నిరంతరంగా పరిశుభ్రత, పచ్చదనంపై క్షేత్రస్థాయి సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని డీఆర్డీవో సాయన్న సూచించారు. డీఆర్డీవో మంగళవారం భీంపూర్ మండలం వడ్గాం, మర్కాగూడ పంచాయతీలు సందర్శించారు. పల్లెప్రకృతి, బృహత్పవనాలు, ఈజీఎస్ నర్సరీలు చూశారు. ఉపాధిహామీ పనులపై వివరాలు తెలుసుకున్నారు. డీఆర్డీవో, ఎంపీడీవో గోపాలకృష్ణారెడ్డి , ఏపీవో సంగీత, ఈసీ నరేందర్, కార్యదర్శులు సాయినందన , అజయ్, టీఏలు, ఎఫ్ఏలు, రైతులు ఉన్నారు.

ఆలయంలో చోరీ.. హుండీ అపహరణ

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 10 : నిర్మల్ పట్టణం సోఫినగర్ కాలనీలోని తారకరాం నగర్లోని హనుమాన్ ఆలయంలో హుండీ చోరీకి గురైన ఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు, ఆలయ పూజారి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం ఆలయం తెరిచేందుకు వచ్చిన పూజారికి హుండీ కనిపించలేదు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

బోథ్, సెప్టెంబర్ 10 : గణేశ్ నవరాత్రి ఉత్సవాల తోపాటు నిమజ్జన శోభాయాత్రలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని బోథ్ సీఐ రమేశ్, ఎస్ఐ ప్రవీణ్కుమార్ సూచించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. గణేశ్ మండపాల నిర్వాహకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మండపాల వద్ద ఎలాంటి అల్లర్లు లేకుండా చూసుకోవాలని, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులకు సహకారం అందించాలన్నారు.

నర్సాపూర్(జి), సెప్టెంబర్ 10 : గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా ప్రశాంతంగా జరుపుకోవాలని నిర్మల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ అన్నారు. మంగళవారం టెంబుర్ని గ్రామంలో గణేశ్ మండపాల నిర్వాహకులు, గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఐ హన్మాండ్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్జీయూకేటీలో కాళోజీ జయంతి

బాసర , సెప్టెంబర్ 10 : బాసర ఆర్జీయూకేటీలో మంగళవారం కాళోజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రిపుల్ఐటీ ఇన్చార్జి వైస్ ఛాన్స్లర్ వెంకటరమణ కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అడ్మిన్స్ట్రేటివ్ అఫీసర్ రణదీర్సాగి, డాక్టర్ బీ విజయ్కుమార్, డా. బీ బాలకృష్ణ, డాక్టర్ గోపాల కృష్ణ, అధ్యాపక, ఉద్యోగ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలి

నిర్మల్ అర్బన్, సెప్టెంబర్ 10 : కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని స్నేహ దివ్యాంగుల సంక్షేమ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్